

వీవోఏలకు కనీస వేతనం అమలు చేయాలి

నవ తెలంగాణ- మిడ్జిల్

వివోఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలను కనీస వేతనంగా ఇవ్వాలని అర్హులైన ప్రమోషన్ కల్పిస్తూ సీసీలుగా నియమించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట నేలపై కూర్చొని నిరసన చేశారు. ప్రభుత్వం న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన తెలిపితే ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. జిల్లా అధికారులు స్పందించి వివోఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. లేని పక్షంలో సమ్మెను మహిళా సంఘాలతో కలిసి ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరిత ,వెంకటయ్య దేవమణి, గీత ,రూప ,సఫియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఆర్టీసీ రాయితీ కోసం క్యాంపు

నవ తెలంగాణ- జడ్చర్ల

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో వికలాంగులు 50 శాతం రాయితీపై ప్రయాణించేందుకు మెగా క్యాంపు ని జడ్చర్ల మండల పరిషత్ కార్యాలయంలో నేడు రేపు నిర్వహించినట్లు వికలాంగుల జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమ మంగళవారాలలో నిర్వహించు ఆర్టీసీ రాయితీ క్యాంపుకు వచ్చే వికలాంగులు సదరన్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటో 50 రూపాయలు తీసుకొని రావాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాత క్యాంప్ ఇంచార్జ్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

ప్రయాణం..ప్రమాదం

- ప్రమాణాలకు నోచుకోని జాతీయ రహదారులు
- మూల మలుపుల దగ్గర దిక్సూచిలు కరువు
- వేగ నియంత్రికలు ప్రమాద సూచికలు
- శ్రీశైలం రహదారిలో ప్రతి 2 గజాలకు ఒక వేగ నియంత్రణ
- ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు



నవ తెలంగాణ–
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అది శ్రీశైలం వెళ్లే అభయారణ్యం. అడవిలో పులులు దుప్పులు మనుబోతులు ఎలగొడ్లు సంచారం చేస్తుంటాయి. ఇది ఆహారం కోసం రాత్రి పగలు తేడా లేకుండా రోడ్డుపైకి సైతం వస్తుంటాయి. అయితే శ్రీశైలం వెళ్లే రహదారిలో 100 మీటర్లకు ఒక వేగ నియంత్రణ ఉండటం వల్ల వాహనాన్ని నెమ్మదిగా నడపాల్సి ఉంటుంది. ఈ సమయంలో ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేసే వారిపై పులులు ఎలుగుబంటు దాడి చేసే అవకాశాలు సైతం ఉన్నాయి. వేగ నియంత్రికలు మోతాదుకు మించి ఉండడం చేత అడవి జంతువుల దాడి చేసే అవకాశాలు ఉన్నాయి. ఇక మూల మలుపుల దగ్గర రోడ్డుకు సమీపంలో లోయలు ఉన్నాయి. ఇటువంటి ప్రమాదకర ప్రదేశాలలో సూచిక బోర్డులు పెట్టలేదు. మూల మలుపు ఉందని లేక వాహనదారులు కొండను ఢీకొట్టడము లేక లోయల పడడం జరుగుతుంది. గతంలో ఇటువంటి ఘటనలు అనేకం జరిగాయి. శ్రీశైలం జాతీయ రహదారిలో అనేకచోట్ల తరచుగా ప్రమాదం జరిగే ప్రదేశాలు ఉన్నాయి. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎత్తు నుండి కిందికి దిగుతున్న సమయంలో వాహనాలు అతి వేగంగా వస్తుంటాయి. కొన్నిచోట్ల ఇరుకుగా ఉండడం చేత వాహన రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యంగా కొండపైకి వెళ్లే వాహనాలను పరిశీలించి వాహనం కండిషన్లో ఉందో లేదో చూసి పంపాల్సి ఉంది. ఇలాంటి చెరులేవి తీసుకోవడం లేదు. దీంతో మూరమూల కొండలను ఎక్కే సమయంలో వాహనాలు ఆగిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి.రోడ్డు ఇరు వైపున నిర్మించిన ప్రహరీ గోడలు కూలిపోయాయి. దీంతో వాహనదారులకు రక్షణ లేకుండా పోయింది. అతి ప్రమాదకరమైన శ్రీశైలం నుండి రహదారుల పరిస్థితి దారుణంగా ఉంటే మిగతా జాతీయ రహదారుల పరిస్థితి మారెలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు.



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జాతీయ రహదారులు అనేకం ఉన్నాయి. మహబూబ్‌నగర్ నుంచి రైచూర్ కర్నూల్ , నారాయణపేట, శ్రీశైలం కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ వెళ్లే రహదారి జాతీయ రహదారులుగా గుర్తించారు. ఈ రహదారులు సైతం లోపం ఇష్టంగా ఉన్నాయి. నిర్వాణ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. టోల్ గేట్ల దగ్గర వాహనాలను తనికి చేయడం మద్యం సేవించిన వారిని పంపకపోవడం ఒంటివి చేయాలి. ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారులు 750 కిలోమీటర్ల వరకు ఉన్నాయి. వర్షాకాలంలో కనీస జాగ్రత్తలు తీసుకోకుంటే పెనుముప్పు వాటిల్లే అవకాశాలు ఉన్నాయి.

జాతీయ రహదారులు ప్రమాదాలకు దిక్సూచిలుగా మారాయి. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలలో తీసుకోవలసిన కనీస జాగ్రత్తలు లేవు. అచ్చంపేట నుండి శ్రీశైలం వెళ్లే జాతీయ రహదారిలో ప్రతి 100 మీటర్లకు ఒక వేగ నియంత్రణ పెట్టారు. వేగం నియంత్రణకు ముందు తర్వాత రేడియంతో కూడిన స్టిక్కర్లు లేకపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు కార్లలో ప్రయాణిస్తున్న వారు ప్రమాదాలకు గురవుతున్నారు. జాతీయ రహదారులు నిర్మిస్తున్న సమయంలో ప్రామాణికతను పాటించకపోవడం వల్ల ఇటువంటి దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మూల మలుపులు ఎత్తైన ఎత్తయిన ప్రదేశాలలో రోడ్డు నిబంధనల మేరకు సూచికల బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా రహదారుల శాఖ స్పందించి జాతీయ రహదారుల వెంట ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నారు.

జాతీయ రహదారిపై భద్రత చర్యలు చేపట్టాలి



శ్రీశైలం రహదారితో పాటు కల్వకుర్తి కొల్లాపూర్ రహదారి వెంట నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని జాతీయ ప్రమాణాలతో నిర్మించలేదు. రేడియం స్టిక్కర్లు ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేదు. ముఖ్యంగా శ్రీశైలం రహదారి వెంట ప్రతి 100 అడుగులకు ఒక వేగం నియంత్రణ చేపట్టారు. అది కూడా పరిమితికి మించి ఉంది. దీనివల్ల అనర్థాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు వెంటనే స్పందించి ప్రమాణీకాలతో కూడిన దిక్సూచిలు స్టిక్కర్లు వేగనియంత్రికల ఏర్పాటు చేయాలని కోరుతున్నాం..

వర్గం పర్వతాలు, సీపీఐ(ఎం)
జిల్లా కార్యదర్శి కార్యదర్శి నాగర్ కర్నూల్

మంత్రుల దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలకు నిరసనగా మహబూబ్ నగర్ యువ జన కాంగ్రెస్ అసెంబ్లీ నియో జకవర్గ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రం న్యూటౌన్ లోని మల్లికార్జున్ చౌరస్తాలో మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కేటీఆర్‌ల దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి మాట్లాడుతూ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి ఎన్నడూ కులాల ప్రస్తావన తీసుకు రాలేదన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ కబ్జాల గురించి బయటికి తీస్తారనే భయంతోనే మంత్రి ఆవేశంగా మాట్లాడినట్లు విమర్శించారు. రేవంత్ రెడ్డి పట్ల అనుచితంగా, తప్పుగా మాట్లాడినా సహించేదిలేదన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు ఎక్కడికక్కడే అడ్డుకుంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటుతోనే ప్రజలు బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరించారు.నిరసనలో అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్, డీసీసీ కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.సల్మాన్, నాయకులు రాఘవేందర్ యాదవ్, ఫక్రు, మురళి, శేఖర్ యాదవ్, రఘు, కృష్ణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాధికారిత కోసమే మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రడ్డి రాఘవేందర్ రెడ్డి

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



పురుషాధిక్య సమాజంలో మహిళలు సాధికారిత సాధించడం కోసమే వారికి మహిళా శిక్షణ కార్యక్రమం చేపట్టి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఐక్యత ఫౌండేషన్ విస్తరిస్తున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా వాళ్ల ఇతరులపై ఆధారపడకుండా ఉపాధి అవకాశాలు పొందుతారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో మొత్తం 24 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఒక్కో శిక్షణ కేంద్రంలో శిక్షణ 100 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి కుట్టుమిషన్లతోపాటు ఇతర పరికరాలు అందజేయనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. టైలరింగ్ బ్యూటీషన్ పనులు ఆర్ట్ వర్క్ డిజైనింగ్ వంటి వాటిలో శిక్షణ ఇప్పిస్తామన్నారు. మొదట డిసెంబర్లో ఆమనగల్ మండలం మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. జనవరిలో ఆసుపత్రుల దగ్గర అంబులెన్స్ ఏర్పాటు చేయడమే గాక 4000 మంది యువకులకు స్పోర్ట్స్ కిట్లు అందజేసేమన్నారు. అదే నెలలో వెయ్యి మంది మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ డ్రస్సులు ఇప్పించడం జరిగిందన్నారు. ఫిబ్రవరిలో ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం వెల్దండలో ప్రారంభించాము. ఈ కార్యక్రమంలో పదివేల మందికి పైగా హాజరయ్యారు.50 దేవాలయాల నిర్మాణం చేయడమే గాక మరికొన్నిటిని పునరుద్ధరణ చేశామన్నారు. మార్చి నెలలో 100 మెడికల్ ఎమర్జెన్సీ సేవలు నిర్వహించడమే గాక కడతాల మండల పరిధిలో నిరుపేద భాయమ్మకు ఇంటిని నిర్మించి ఇచ్చామన్నారు. ఏప్రిల్ లో కల్వకుర్తిలో ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభం చేసాం. మరో 20 దేవాలయాలను పునరుద్ధరణ వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేయడమే గాక అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించాము. మేలో మేఘ జాబు మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామన్నారు.

ఘనంగా మేడే వారోత్సవాలు

నవతెలంగాణ -హన్వాడ



మండల పరిధిలోని కంచన్ పల్లె గేట్ పెట్రోల్ బంక్ దగ్గర మేడే వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మనపురం రాములు జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 8 గంటల పని దినాలు కావాలని అమెరికా లోని చికాగో నగరంలో పెద్ద ఎత్తున కార్మికులు పోరాటం చేసి ఎంతో మంది అమరులైనారన్నారు. ప్రతి ఒక్కరూ మేడే సందర్భంగా పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాలను ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ రాములు ఈ బాలకృష్ణయ్య నాయకులు పాల్గొన్నారు

ధ్యాన గురువు పత్రీజీ ఆశయాలు సాధిద్దాం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



ధ్యాన గురువు పత్రీజీ ఆశయాలు సాధిద్దామని పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి జనరల్ సెక్రటరీ మారం శివప్రసాద్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో న్యూ విజన్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. ధ్యాన, శాకాహార,పిరమిడ్ జగత్ పత్రీజీ లక్ష్యమని దీనికోసం పిరమిడ్ మాస్టర్లు అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో పిరమిడ్ నిర్మాణానికి అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీనికోసం పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారు స్థలము మరియు రూ .10 లక్షలు ప్రకటించారని గుర్తు చేశారు. వచ్చే సంవత్సరం నాటికి పిరమిడ్ నిర్మాణం ఏర్పాటు అవుతుందని ఆకాంక్షించారు. అంతర్జాతీయ స్థాయిలో కడ్తాల్ మహేశ్వర పిరమిడ్ తీర్చి దిద్దుతున్నామన్నారు. ధ్యాన అహింసాయుత మెగా శాకాహార ర్యాలీమహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పిరమిడ్ అంతకుముందు స్పిరిచ్యువల్ సొసైటీస్ ఆధ్వర్యంలో మెగా శాకాహార ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు రామకృష్ణ సాయిబాబా, పాట్రన్ వైడి గుప్తా, శివప్రసాద్, సత్యనారాయణ రాజు, సూర్య ప్రకాష్, సెంట్రల్ కమిటీ సభ్యులు చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నవ కాంత్ భూపతి రాజు యాదిరెడ్డి మంజుల, శ్రీపాల్ రెడ్డి సురేష్ కుమార్ భూషణ్ బుగ్గన్న పాల్గొన్నారు.

ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీనివాసులు

నవతెలంగాణ- మిడ్జిల్



అఖిలభారత ఆరెకటిక సంఘం తెలంగాణ రాష్ట్రం సాహిత్య సాంస్కృతిక విభాగం అధ్యక్షుడుగా డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులును,తెలంగాణ ప్రాంత అఖిల భారత ఆరెకటిక సంఘం అధ్వర్యంలో శుక్రవారము హైదరాబాద్ నగరంలోని ఖైరతబాద్ ఆరెకటిక సంఘ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో బహుముఖ ప్రజ్ఞాశాలి కవి, రచయిత, అధ్యాపకుడు, సామాజికవేత్త, కుల శ్రేయోభిలాషి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం బోయిన్ పల్లి గ్రామనికి చెందిన డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులును అఖిల భారత ఆరెకటిక సంఘం తెలంగాణ రాష్ట్రం, సాహిత్య సాంస్కృతిక విభాగం చైర్మన్ గా నియామక ప్రమాణపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో అఖిల భారత ఆరెకటిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అత్తికారి మల్లేశ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గోగికార్ నవీన్ , జాతీయ ప్రధాన కార్యదర్శి హింగోలేకార్ సంతోష్, జాతీయ కోర్ కమిటి సభ్యులు ప్రశాంత్ మురారికార్ , రాష్ట్ర కార్యదర్శి కంటెకార్ దుర్గ ప్రసాద్, కోర్ కమిటీ సభ్యులు కోయల్ కార్ మల్లికార్జున్ శ్రీనివాస్, గొగికార్ సాయి బాబా, ఖైరతాబాద్ అధ్యక్షులు భగవాన్, ప్రధాన కార్యదర్శి ఘన్ శ్యామ్, తింగరికారి వైద్యనాథ్, గౌకికార్ జితేందర్ , తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల పోరాటాలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



కార్మిక పోరాటాల త్యాగాలతో ఏర్పడ్డ మేడే స్పూర్తి అక్కుల పోరాటాలకు ఆయుధమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి అన్నారు. ఆదివారం భూత్పూర్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేడే వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మేడే వారోత్సవాల ముగింపు సమావేశం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి అధ్యక్షతన జరిగింది. మండలంలోని గ్రామ పంచాయతీ, మున్సిపల్,కార్మికులు మరియు అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ హాజరయ్యారు.ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ. రాములు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ,8గంటల పనిదినం అమలు చేయాలని తెలిపారు. మేడే స్ఫూర్తితో పోరాడాలని చేయాలని కోరారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేష్ గౌడ్,మండలం అధ్యక్ష కార్యదర్శిమైబు, జి.నారాయణ,రమేష్,రాఘవేందర్,మున్సిపల్ నాయకులు బాలనరసింహులు, నాగమణి,అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు పుష లత,కవిత రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి



బాలానగర్ : వర్షాభావ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల రైతుబంధు అధ్యక్షులు, మాజీ ఎంపీపీ అన్మగల్ల నరసింహులు అన్నారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 10 నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానునట్లు తెలిపారు. రైతుల కష్టాలను తెలంగాణ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని 20% పైగా తేమ ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కల్పిస్తుందని భరోసా ఇచ్చారు.వర్షానికి తమ ధాన్యం తడిసిపోయిందని, తేమ ఎక్కువగా వచ్చిందని ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని, ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని పట్టించుకోకున్నా సీఎం కేసీఆర్ రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా ప్రధాని పట్టించకోవడం లేదని గుర్తు చేశారు.రైతుబంధు మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ అన్మగల్ల నరసింహులు పేర్కొన్నారు.

పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బాలానగర్ : రాజాపూర్ మండల పలు గ్రామాలలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభిమన్యు రెడ్డి పలు వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లెపల్లి గ్రామానికి చెందిన దండు శ్రీశైలం కూతురు వివాహం రాజాపూర్ ప్యాలస్ జరిగిన వివాహ వేడుకలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాటు యువనేత అభిమన్యు రెడ్డి హజరైయ్యారు. అనంతరం నర్సంపల్లి తండాలో జర్పుల చెందర్ నాయక్ కూతురు వివాహ వేడుకలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో పాటు యువనేత అభిమన్యు రెడ్డి ,చోక్యంపేట్ గ్రామంలో చాకలి ఆంజనేయులు కుమారుడి వివాహానికి నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి గారి కాలి గోటిని కూడా శ్రీనివాస్ గౌడ్ తకాలేడు

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గారి గోలి గోటికి కూడా మంత్రి శ్రీనివాస్ గౌడ్ తాకలేడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి , పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియంఆర్ మాట్లాడుతూ గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు మంత్రులన్న సోయి లేకుండా ప్రజా సమస్యలు గాలికి వదిలేసి రేవంత్ రెడ్డిని తిట్టడమే పనిగా పెట్టుకుని నిన్న బీఆర్ఎస్ నాయకులు సభ పెట్టుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్థానిక మంత్రి వ్యవహరించిన తీరు, వారి మాట తీరు చూస్తే మీరు మంత్రులా.. పశువుల కాపరులా అనేది అర్థం కావడం లేదని ఆయన అన్నారు. శనివారం మహబూబ్ నగర్ మీటింగ్ లో మంత్రులుగా చెప్పుకునే శ్రీనివాస్ గౌడ్ కేటీఆర్ మాటలు చూసి జిల్లా ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. మంత్రులు మాట్లాడిన తీరును చూస్తే ఎవరు థర్డ్ క్లాస్ వాళ్ళు అనేది ప్రజలకు అర్థమవుతుందన్నారు. మంత్రులు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎర్ర శేఖర్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. వసంత రాఘవేందర్ రాజు , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జహీర్ అక్తర్, ఎస్సీ జిల్లా అధ్యక్షులు సాయిబాబా, ఐ ఎన్ యు సి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, మహబూబ్ నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జె. చంద్రశేఖర్, మహబూబ్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో ఉచిత సామూహిక వివాహాలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మన్యంకొండ అలివేలు మంగతాయారు అమ్మవారి దేవాలయం సన్నిధిలో ఆదివారం ఉచిత సామూహిక వివాహాలను మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన జంటలను ఆయన సతీ సమేతంగా ఆశీర్వదించారు. నూతన జంటలు వారి కుటుంబ సభ్యులకు భోజనాలను వడ్డించారు. అనంతరం నూతన జంటలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కొత్త జంటలకు అన్ని విధాల అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, డీసీసీబీ చైర్మన్ వెంకటయ్య, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, సింగిల్ విండో చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ఎంపీపీ సుధాశ్రీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, ముడా డైరెక్టర్ కొండా బాలయ్య, నాయకులు చెరుకుపల్లి రాజేశ్వర్, రవీందర్ రెడ్డి, రమణా రెడ్డి, కరుణాకర్ గౌడ్, ప్రమోద్ కుమార్, సర్పంచ్ చంద్రకళ, మన్యంకొండ వంశపారంపర్య ధర్మకర్త అలహరి మధుసూదన్ మరియు ట్రస్టు బోర్డు సభ్యులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్లు ఎంవి సుబ్బయ్య, మేడిశెట్టి వేణుగోపాల్, లోకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్న మోడీ: కేవీపీఎస్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ కుల మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్నారని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ఆరోపించారు. ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గ సమావేశం సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కావలి పరశురాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కులం మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీసివేసి మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు.దళితులు ప్రతి ఒక్కరూ తీవ్రంగా ప్రతిఘటించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, రిజర్వేషన్ల ప్రకారం ఖాళీ ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ పరం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ రెండో విడత దళిత బంధు నియోజకవర్గానికి 1500 ఇవ్వాలని ఇంటి స్థలం ఉన్న వారికి సొంత ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పేరుతో ఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ రుణాలు విడుదల చేయడం లేదని 2021 22 పెండింగ్ రుణాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కావలి పరశురాం జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు లక్ష్మీదేవి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, ఆదివిష్ణు, సత్యం ,రాములు నాగరాజు పాల్గొన్నారు

జీవో రావాలి జిపికి పోవాలి

- తెలంగాణ పంచాయతీ కార్యదర్శిల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పంచాయతీ కార్యదర్శులు సమ్మె రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో వచ్చేవరకు గ్రామపంచాయతీలకు కోమని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం ధర్నా చౌక్ లో నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని ప్రసంగించారు. క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేపట్టిన సమ్మె 10వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా నిర్వహించిన మైనస్ మార్కుల పరీక్షలు రాసి ఉద్యోగం సాధించి నాలుగు సంవత్సరాల శిక్షణ కాలం పూర్తి చేశామని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొదట్లో మూడు సంవత్సరాల ప్రొఫెషనల్ ప్రియుడుగా విధుల్లోకి తీసుకొని స్వయంగా ముఖ్యమంత్రి హామీ మేరకే మరో ఏడాది పని చేశామని వారు తెలిపారు. ఈ సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కిష్టయ్య తెలంగాణ రాష్ట్ర పునర్నాణపురం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి సంఘీభావంగా ప్రసంగించారు. ఈ సమ్మెలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే నర్మద జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివప్రసాద్ చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు పాండు రాకేష్ జ్ఞానేశ్వర్ ఇమాన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపు

- జిల్లా వాలీబాల్ సంఘం ప్రతినిధి చెన్న వీరయ్య
- కింగ్ షోటోకాన్ ఆధ్వర్యంలో 25వ ఉచిత కరాటే శిబిరం ప్రారంభం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో శారీరక దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చని జిల్లా వాలీబాల్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి, కింగ్ షోటోకాన్ వైస్ చైర్మన్ చెన్న వీరయ్య అన్నారు. ఆదివారం కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో ఆదివారం 25వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చెన్న వీరయ్య మాట్లాడుతూ కరాటే నేర్చుకునేవారు చదువులో కూడా ముందుంటారని అన్నారు. కరాటే శిక్షణ శిబిరాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కింగ్ షోటోకాస్ ఆధ్వర్యంలో 25 ఏళ్ల నుంచి ఉచిత వేసవి కరాటే శిక్షణా శిబిరాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు. క్లబ్ విద్యార్థులు నేపాల్, దుబాయ్, విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం గొప్ప విషయమని అన్నారు. ఈ ఘనత కింగ్ షోటోకాన్ క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ తీసుకోవాలని కోరారు. కరాటే విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. కార్యక్రమంలో కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, కార్యదర్శి అబ్దుల్ జకీ, బీఆర్ఎస్ నాయకుడు వినోద్, క్లబ్ ఉపాధ్యక్షులు బాలు మహేందర్ నాయక్, హమీద్ అలీ, కోశాధికారి తిరుపతయ్య, సీనియర్ కరాటే మాస్టర్లు సాలం బిన్ ఉమర్, కేశవ్ గౌడ్. రవినాయక్, కె.రవికుమార్, ఎజాజ్, బ్లాక్ బెల్టు విద్యార్థులు ఆర్ట్ జమీర్, ఉజేఫ్ షరీఫ్, మహేష్, ఖాజాపాష, సాయిప్రణీత్ , షరీఫ్, ఆది నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
సోమవారం 8 మే 2023

కార్మికులు చైతన్యవంతం కావాలి



ఆత్మకూరు : మేడే వారోత్సవాల సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్లలో సీఐటీయూ జెండాను జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, కార్మికులు చైతన్యవంతులు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, గ్రామపంచాయతీ కార్మిక సంఘ నాయకులు శ్రీనివాసరెడ్డి, సీఐటీయూ నాయకులు ఆంజనేయులు ,దామోదర్, భారతీయుడు, శ్రీను, కృష్ణవేణి, నాగమ్మ ,పుష్పమ్మ ,లక్ష్మన్న వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో కోట్ల మంది పేదరికంలోకి..

- రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి
- మేడే వారోత్సవాల ముగింపు సభ విజయవంతం



నవ తెలంగాణ - వనపర్తి

మోడీ పాలనలో 46 కోట్ల మంది భారతీయులు పేదరికంలోకి నెట్టబడ్డారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. ఆదివారం సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మే డే వారోత్సవాల ముగింపు సభ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏం. రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీఐ టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ. జయలక్ష్మి పా ల్గొని ప్రసంగించారు. మే డే వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆటలు, పాటలు, ఉపన్యాస పోటీలు మే ఒకటి నుంచి ఆరో తేదీవరకు జరిగాయని అన్నారు. వివిధ రంగాల కార్మికులు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. 137 ఏళ్ల నాడు 8 గంటల పనిదినం కోసం పోరాడి 8 గంటల పనిదినం సాధించుకున్నారని, నేడు కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినాన్ని తెస్తూ చట్టం చేసిందని, కార్మికులకు ఏడు గంటల పనిదినం కావాలని వారంలో ఐదు రోజులు పని చేసే విధంగా ఉండాలని చైనాలో ఇది అమలవుతుందని వివరించారు. 2008లో వచ్చిన సంక్షోభం నేటికీ కొనసాగుతుందని భారతదేశంలో పేదరికంలో 2014లో 20 కోట్ల మంది ఉంటే నేడు 46 కోట్ల మంది భారతీయులు చేరారని మోడీ అధికారంలోకి వచ్చాక 26 కోట్ల మంది భారతీయులు పేదరికలోకి నెట్టబడ్డారన్నారు. 2014లో ప్రపంచ ఆకలి సూచి లో 55 వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని నేడు 107వ స్థానానికి ఎగబాకే విధంగా మోడీ ప్రభుత్వ పాలన ఉందని విమర్శించారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెడుతున్నారని నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలైన రోడ్లు, పోర్టులు రైల్వేలు, రైల్వే స్టేషన్లో, విమానయానం ,విశాఖ స్టీల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని నగదీకరణ పేరుతో కారు చౌకగా వారి అనుయాయులకు ఆరు లక్షల కోట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు తెచ్చారని విమర్శించారు. కార్మికులు ఐక్యం కాకుండా మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమి ంచేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలని భారత రాజ్యాం గాన్ని కాపాడుకోవాలని ఆర్ఎస్ఎస్ - బీజేపీ మన ధర్మ శాస్త్రం తేవడానికి కుట్రలు పన్నుతుంది. దీనికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ రక్షణ కోసం కట్టుబడి పని చేయాల పిలుపునిచ్చారు. అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని హమాలీలకు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ - ఔర్సింగ్ ఉద్యోగులందరికీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఎలా సమస్యలు పరిష్కరించి వేతనాలు పెంచి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కు ఇచ్చిన హామీలు వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని వారు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు ప్రసంగిస్తూ సాధించుకున్న హక్కులను కేంద్రప్రభుత్వం రద్దు చేస్తుందని, సంఘం పెట్టుకొనే హక్కు, సమ్మె చేసే హక్కు మొత్తం బీజేపీ ప్రభుత్వం రద్దు చేస్తుందని విమర్శించారు. నెలకు కింది తరగతి కార్మికులకు రూ.4628 లు ఉంటే సరిపోతుంది అని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ప్రకటించడం అన్యాయం అన్నారు. కార్పొరేటు టాక్స్ 12 లక్షలు కోట్లు రద్దు చేశారని, పేదలపై జీఎస్టి పేరుతో అన్ని రకాల సర్కులపై ధరలు పెంచారని విమర్శించారు. కేంద్రప్రభుత్వం రెండు తప్పుడు ఆలోచనలతో పరిపాలన సాగిస్తుందని ఒకటి సరళీకరణ విధానం వేగంగా పెంచి ధనవంతులు మరింత ధన వంతులు చేసి విధాలను అమలు చేస్తుందని ,పేదలపై భారాలు - పెద్దలకు వరాలిస్తుందని విమర్శించారు .ఐక్యంగా ఉన్న కార్మికులను ప్రజలను దేశంలో విచ్చిన్నం చేసే ందుకు చీలగొట్టేందుకు విభజన రాజకీయాలు చేస్తుంది. బిజెపి మతోన్మాదం కు వ్యతిరేకంగా, సెక్యులర్ రాజ్యాంగం రక్షించుకునేందుకు, భారత రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మే ఒకటి నుంచి ఏడు వరకు జరిగిన ఆటలు, పాటలు, ఉపన్యాస పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి మెమోంటోలు అందజేశారు .పాటల పోటీల్లో కవిత మొదటి ప్రైజ్, ఎం. కురుమయ్య సెకండ్ ప్రైజ్, రాధా థర్డ్ ప్రైస్ ,ఉపన్యాస పోటీలో వరప్రసాద్ మొదటి బహుమతి, రాజు నాయక్ సెకండ్ ప్రైస్ ,రమేషు ఆత్మకూరు థర్డ్ ప్రైస్ , పాటల పోటీలో బహుమతి ఎస్.రాములు , బతుకమ్మ పోటీలో ఏ. బుచ్చమ్మ, మొదటి ప్రైజ్, భాగ్యలక్ష్మి సెకండ్ ప్రైజ్ ,సుజాత థర్డ్ ప్రైజ్ గెలుచుకున్నారు. బహుమతులను సాధించుకున్న వారికి ఈరోజు మెమొంటోళ్లు అందజేసి అభినందించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కోశాధికారి శారద, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుచ్చమ్మ తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటయ్య ,ఐకేపీవీవో ఏ ల సంఘం జిల్లా కార్యదర్శి ఈశ్వరమ్మ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు గడ్డం కురుమయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాబర్ట్ , సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు,భాగ్యమ్మ ,భాగ్యలక్ష్మి ,మద్దిలేటి ,ఎస్.కుమార్,కె.మన్యం పాల్గొన్నారు.





రైతులను విస్మరించిన కేంద్రప్రభుత్వం



ఆత్మకూరు : అకాల వర్షాల పట్ల పంటలు నష్టపోయి రైతన్నలు ఆల్లాడుతున్న పరిహార మిచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఏఐవై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డీకుతుబ్, ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్ పేర్కొన్నారు. అమరచింత మండలం కొంకన్ వానిపల్లి తదిత గ్రామాలలో ఆదివారం వారు పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం వలన నేలకొరిగిన పంటలు, గింజరాలున్న పైర్ల పరిశీలించారు. గతంలో అకాల వర్షాల వల్ల ఇంతటి నష్టం జరగలేదని అధికారులు తెలియజేస్తున్నారని ప్రకృతి విపత్తుల సంభవిస్తే ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రానికి ఉన్నదని, దానిని కేంద్రం విస్మరించడం దారుణమన్నారు. కేంద్రం తమ వంతుగా రైతులకు పదివేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, ఆంజనేయులు ,రాజు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



వనపర్తి : రాష్ట్ర శాఖ సూచన మేరకు నూతనంగా ఏర్పాటైన వనపర్తి జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు ప్రక్రియలో భాగంగా ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వనపర్తి కోర్టుల సముదాయ ప్రాంగణంలో ఎన్నిక ప్రక్రియ న్యాయవాదుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కోడుమూరు నల్లా రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నికైంది. న్యాయశాఖ వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షులుగా ఎం.ఏ రెహమాన్, ఉపాధ్యక్షులుగా తిప్పన్న, అంజద్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా జి. కోటేశ్వర్ రెడ్డి, కార్యనిర్వణ కార్యదర్శిగా మన్యంకొండ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా మురారి హరీష్, యాదగిరి, నాగరాజు, కోశాధికారిగా ఎస్. శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులుగా బాలరాజు, అసోసియేట్ అధ్యక్షులుగా అశ్వ అహ్మద్, కార్యవర్గ సభ్యులుగా- ఫరీద్, ప్రమోద్ కుమార్ రెడ్డి, జెట్టి మోహన్, అరుణ, శోభ, జావిద్, లక్ష్మన్న, పీ స్వామి, అవినాష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అరుణ్‌కు ఘన నివాళి



కొత్తకోట : మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో ఆదివారం అరుణ్ 14 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన సమాదికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

భూమి రిజిస్ట్రేషన్ చేసుకొండి ఇలా..

ఆత్మకూరు : గతంలో భూమి కొనుగోలు చేసుకునేవారు రిజిస్ట్రేషన్ కోసం అమ్మినవారు , కొన్న వారు ఇద్దరూ డాక్యుమెంటరీ రైటర్ దగ్గరికి వెళ్లి డాక్యుమెంట్ రాసుకొని రిజిస్ట్రేషన్ కార్యాలయం కి వెళ్లి అక్కడ భూమిని మార్పిడీ చేసుకునేవారు.అయితే ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ ,రిజిస్ట్రేషన్ ఆఫీసులో మోసాలను నివారించేందుకు ఆన్లైన్ నమోదు ప్రక్రియలో భాగంగా 2020 అక్టోబర్ నందు ధరణి పోర్టల్ల్ ఆన్లైన్ ప్రక్రియ తీసుకువచ్చింది.ప్రస్తుతం భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే., కొనుగోలు దారులు ,అమ్మకం దారులు ఆధార్ కార్డులతో ముందుగా మీసేవ ఆన్లైన్‌లో స్లాట్ బుకింగ్ (ముందస్తు నమోదు) చేసుకోవాలి. అనంతరం ప్రభుత్వానికి తగిన రుసుం మీ సేవలో చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత నమోదులో పేర్కొన్న తేదీ సమయం, ప్రకారం సంబంధిత మండల కార్యాలయంలో అమ్మకం దారులు, కొనుగోలుదారులు సాక్షులు వెళ్లి అక్కడ ముందస్తు నమోదు ఆధారంగా భూమికి సంబంధిత పత్రాలను పరిశీలించి అక్కడి సిబ్బంది, అమ్మకందారులు కొనుగోలుదారులతో వేలిముద్రలు , ఫోటోలు తీసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారు. అనంతరం 15 రోజుల తర్వాత పోస్టులో భూమి కొత్త పుస్తకం వస్తుంది.

వారసత్వానికి భూమి మారాలంటే..

భూమి పట్టాదారుడు చనిపోయిన మరణ ధ్రువీకరణ పత్రంతో భార్య లేదా భర్తకు చేసుకొనుటకు వారి ఆధార్ కార్డుతో మీ సేవ ఆన్లైన్‌లో బుకింగ్ చేసుకుని సంబంధిత తాహసీల్దార్ కార్యాలయంకు వెళ్లినచో వారి యొక్క ధ్రుపత్రాలను ఆధార్ కార్డును పరిశీలించి వేలిముద్రలు ఫోటోతో మార్పిడి ప్రక్రియ చేస్తారు, అనంతరం కొత్త పాస్ పుస్తకం 15 రోజులలో పోస్ట్ ద్వారా వస్తుంది. వారసత్వ భూమి కుమారులకు లేదా కుమార్తెలకు మార్పు కావాలంటే. ., పట్టాదారు మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు లీగల్ హియర్ (ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్) సంబంధిత తాసిల్దార్ నుంచి పొందవలెను .అనంతరం ఆన్లైన్ నందు భూమి పట్టాదారు యొక్క మరణ ధ్రువీకరణ పత్రం ,మరియు లీగల్ ఇయర్ సర్టిఫికెట్ మరియు కుమారులు కుమార్తెలు ఆధార్ కార్డులు ఆన్లైన్ నమోదు చేసుకొని సంబంధిత మండల కార్యాలయం నందు వెళినచో అక్కడ సిబ్బంది సంబంధిత పత్రాలను పరిశీలించి వేలిముద్రలు తీసుకొని ఫోటోలతో నమోదు చేసుకొని భూమి మార్పిడి ప్రక్రియ పూర్తవుతుంది. తర్వాత 15 రోజులకు కొత్త పాస్ పుస్తకం పోస్టుల నందు వస్తుంది. ఈ విధంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

ప్రశాంతంగా నీట్ పరీక్ష

ఆత్మకూరు : పట్టణంలోని ఎం.వీ.రామన్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు 648 మంది విద్యార్థులకు గాను 635 మంది పరీక్షకు హాజరుకాగా 13 మంది గైర్హాజరైనట్లు పరీక్ష చీఫ్ నిశి కాంత్ నాయక్ వెల్లడించారు. ఈ పరీక్ష ని మిత్తం పరీక్ష రాసేందుకు విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి ఉదయం నుంచి తరలివచ్చారు. పాఠశాల యాజమాన్యం తగు ఏర్పాట్లను చేసింది.



టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఐదునెలల ఫౌండేషన్ కోర్సు

వనపర్తి : టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్ లో 5 నెలల ఫౌండేషన్ కోర్సు నిర్వహించేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నుశిత ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఫౌండేషన్ కోర్సులో గ్రూప్-2, 3, 4 తో పాటు బ్యాంకింగ్, ఆర్.ఆర్. బి, యస్.యస్.సి. పోటీ పరీక్షల కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశ్శా లప్రకారం, టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్లో రెసిడెన్షియల్ పద్ధతిలో 5 నెలల ఫౌండేషన్ కోర్సు గ్రూప్-2, 3, 4 తో పాటుగా బ్యాంకింగ్, ఆర్ ఆర్ బి, ఎస్ ఎస్ సి పోటీల పరీక్షల కోసం కోచింగ్ ప్రకటన విడుదలైందని పేర్కొన్నారు. కావున ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని విద్యార్హత పూర్తి అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ, పిడబ్ల్యుడి అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తును www. tsstudycircle. co. inలో ఈ నెల 14వ తేదీ లోపు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 21వ తేదీ ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఈ కోర్సుకు ఎంపికైన వారికి హాస్టల్ వసతి, ఉచిత భోజన వసతి, 2500/- విలువైన స్టడీ మెటీరియల్, నాణ్యమైన తరగతుల భోదన, పర్సనల్ అలవెన్స్ ఇతర సౌకర్యాలు కల్పిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. తల్లి తండ్రుల ఆదాయం 3లక్షలకు మించరా దని పేర్కొన్నారు.ఎలాంటి ఉద్యోగం లేక ఎటువంటి ఇతర కోర్సులు చదువుతూ ఉండరాదన్నారు. అభ్యర్థి ఇంతకు ముందు జిల్లా స్టడీ సర్కిల్‌లో కానీ హైదరాబాద్ ప్రధాన బ్రాంచ్ స్టడీ సర్కిల్‌లో కానీ కోచింగ్ తీసుకొని ఉండరాదని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ www.tstudycircle. co.inలో నోటిఫికేషన్ చూసుకోవాలని, మిగితా వివరాల కోసం 9885929862, 8977340006, 8309657774లను సంప్రదించాలని కోరారు.

కరపత్రాల విడుదల



వీపనగండ్ల : కొల్లాపూర్ పట్టణంలో21 న మాల మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల ముందు సంఘాల నాయకులు ఆదివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ దండోరా రాష్ట్ర యువసేన ప్రధాన కార్యదర్శి మీసాల నాగ రాజు మాదిగ వనపర్తి జిల్లా మాల మహానాడు నాయకులు జెట్టి సూర్య నారాయణ దళిత నాయకులందరూ ఏకతాటిపై రావాలని మాల మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని కొల్లాపూర్ పట్టణంలో మొదటి సారిగా నిర్వహించడం జరుగుతుందన్నారు నియోజకవర్గంలోని మాల మా దిగ ఉపకులాల అధిక సంఖ్యలో పాల్గొని సమ్మేళనం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గడ్డల కురుమయ్య మీసాలగంగులి,గడ్డమీది రాధాకృష్ణ,మీసాల శివ,నాని పాల్గొన్నారు.

నేటి సభను జయప్రదం చేయండి

వీపనగండ్ల : హైదరాబాదులోని సరూర్నగర్‌లో సోమవారం నిర్వహించే విద్యార్థి నిరుద్యోగ యువ సంఘర్షణ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గోదల బీరయ్య యాదవ్ కోరారు. మండలంలోని ఆ గ్రామాల నుంచి నిరుద్యోగ విద్యార్థి యువకులు అధికసంఖ్యలో పాల్గొని విద్యార్థి నిరుద్యోగ సంఘర్షణను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ , సీనియర్ నాయకులు మహిమూద్



ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జీఎస్ భవనం ఎదుట 138వ మే డేను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ ,సీనియర్ నాయకులు మహిమూథ్, మండల కార్యదర్శి గోపి మాట్లాడారు. 1886లో చికాగో ప్రాంతంలో కార్మికుల నుంచి వెట్టి చాకిరి చేయిస్తున్న యాజమాన్యం కి వ్యతిరేకంగా కార్మికులు పనిగంటలు తగ్గించాలని నిరసన చేస్తున్న కార్మికులపై పాలకులు కా ల్పులు జరిపి కార్మికులను పొట్టన పెట్టుకున్నారన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రపంచ దేశాలలో మేడేను జరుపుకుంటారని పేర్కొన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా విభజించి కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు తెస్తున్నారని అన్నారు. కార్పొరేట్ వ్యక్తులకు అనుగుణంగా చట్టాలను మారుస్తున్నారని అన్నారు.కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమగ్రంగా అందించాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల గొంతు నొక్కే పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ లను కాపా డాలని రైల్వే ఎల్ఐసీ రంగాలను కాపాడాలని కోరారు .మతం పేరుతో ప్రజలను రెచ్చకొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మోడీ సర్కార్ను గద్దే దించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు టీ వెంకటేష్, శ్రీను,అజయ్, రాజు, జిగోపాల్, బుచ్చన్న, రవి,కావలిఅంజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ప్రొటీన్ పౌడర్, పండ్ల పంపిణీ



వనపర్తి : వనపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ లివింగ్స్టన్, డాక్టర్ నిర్మల దంపతులు వల్లభనగర్ వనపర్తి వృద్ధుల ఆశ్రమంలో ప్రొటీన్ పౌడర్, పండ్లను ఆదివారం పంపిణీ చేశారు. ఒక్కొక్కరికీ రెండేసి డబ్బాల ప్రో హెచ్‌డీ పౌడర్ పండ్లు అందజేశారు. పౌడి ప్రతి రోజు వేడి నీళ్లలో లేక పాలలో కలుపుకొని తాగాలని, ఇది మంచి బలవర్ధకమైన ప్రోటీన్ పౌడర్ అని డాక్టర్ లివింగ్‌స్టన్ తెలిపారు.ఈ పౌడర్ షుగర్ ఫ్రీ అని ఎవరైనా వాడొచ్చు అని తెలి పారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్ మాట్లాడుతూ డాక్టర్ లివింగ్ స్టన్ దంపతులు వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని బలవర్ధకమైన ప్రోటీన్ పౌడర్ డబ్బాలు వితరణ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు రాము తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించాలి

- జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి



కొత్తకోట : క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఆరోగ్య వాకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో ముచ్చటించి, క్రీడాలలో గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం రూ. 20వేలివ్వాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి అశోక్

నవతెలంగాణ -కందనూలు

అకాల వర్షాలతో వరి ధాన్యం తడిసిందని ఆ ధాన్యాన్ని ప్రభుత్వం కొనాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి అశోక్ అన్నారు. ఆదివారం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం తడిసిన్ అనే పేరుతో తరుగు ఐదు కేజీలు తీసేస్తున్నారని మిల్లర్లు కొనుగోలుదారులు ఒక్కటై రైతులను అన్యాయానికి గురిచేస్తున్నారన్నారు. వరి పంట పూర్తిగా పాడైపోయిందని ఎకరానికి 20 వేలు రూపాయల పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని పెంపొందుతుంది

- అడిషనల్ ఎస్పీ రామేశ్వర్



నవతెలంగాణ - తెలకపల్లి

గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం వల్ల వారికి సృజనాత్మకత శక్తి పెంపొందుతుందని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పి రామేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక గురుకుల బాలికల పాఠశాలలో వేసవి శిక్షణ ముగింపు సమావేశాన్ని ప్రిన్సిపల్ కె సాయిలత అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ వేసవి శిక్షణ వల్ల విద్యార్థులు ఎన్నో రకాల విషయాలు నేర్చుకున్నారని చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు సమాజంలో ఎలా మెలగాలి, భవిష్యత్తులో ఎలా రాణించాలి అనే విషయాలను శిక్షకులు బోధించడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారని మెరుగైన ప్రతిభాపాటవాలు అలవాడతాయని అన్నారు వేసవి శిక్షణలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇలాంటి శిక్షణ ఏర్పాటు చేసినందుకు గురుకుల విద్యాలయాల ప్రధాన కార్యదర్శి రోనాల్డ్ రోస్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీజీఈ రాజశేఖర్, ప్రిన్సిపల్ కే సాయి లత, శిక్షకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ- తెలకపల్లి

గ్రామాల అభివృద్ధికి నిరంతరం పని చేస్తున్న జేపీఎస్,ఓపీఎస్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేసి క్రమబద్ధీకరించాలని కోరుతూ టీపీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె ఆదివారం 10వ రోజు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్ ఓ పి ఎస్ సంబంధం లేకుండా "వన్ నోటిఫికేషన్ వన్ రెగ్యులరైజేషన్ "లోభాగంగా పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజేషన్ చేసి జీవో విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల ప్రోబేషన్ కాలాన్ని సర్వీస్ గా పరిగణించాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జే పి ఎస్ గా గుర్తించి సర్వీసు ప్రొబేషన్ గా పరిగణించి వారిని రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ని నిర్ధారించి ప్రకటించాలి, మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ , సరిత, లక్ష్మి అనిత, కృష్ణవేణి,హేమలత, ఫర్జానాబేగం, అమరేందర్, కాసిం, చరణ్ ,సందీప్, పరుశురాం, నజీర్, కాసిం, యశ్వంత్, తిరుపతయ్య మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్



నవతెలంగాణ - తిమ్మాజిపేట

వీవోఏల సమస్యలు పరిష్కరించాలని, మొక్కకి ఎరువు ఎంత అవసరమో మహిళా సంఘం లకు వీఓఏలు అంతే అవసరం అని ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్ అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకెపి వివో ఏల సమస్యలు పరిష్కరించాలని 21 రోజులుగా మండల కేంద్రంలో నిరోధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఎం ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి యాదయ్య సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివో ఎలా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి అమలు చేయాలన్నారు. విఓఏలకు సెర్ప్ నుండి కేవలం రూ.3900 గౌరవేతనం మాత్రమే ఇస్తున్నారని దీంతో వారు చాలీచాలని బతుకులు బతుకుతున్నారని వాపోయారు విఓఏ లకు కనీసం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పది లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించి సెర్ప్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీఓఏ ల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలన్నారు. అలాగే మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్ హెచ్ జి లకు విఎల్ఆర్ అభయాసం డబ్బులు చెల్లించాలి అర్హులైన విఓఏ సిసి ప్రమోషన్ కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వివోఏల రాష్ట్ర కోశాధికారి జిల్లా అధ్యక్షులు సుమలత, సలేహా, కళ్యాణ్, శ్రీను, సుజాత,తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి జడ్పీ వైస్ చైర్మన్ పరామర్శ..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు పోనుగోటి విష్ణువర్ధన్ రావు ఇటీవల మృతి చెందారు. మృతి చెందిన విష్ణువర్ధన్ రావు కుటుంబ సభ్యులను ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అన్నివిధాల కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీఆర్ఎస్ నాయకులు పోనుగోటి రవీందర్ రావు, జంగయ్య, పురుషోత్తం, మల్లయ్య ,రాజు , నిరంజన్ ,తదితరులు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్ రావుకు కొవ్వొతులతో నివాళి..

కొట్ర గ్రామ వార్డు సభ్యుడు విష్ణువర్ధన్ రావు మృతికి నివాళిగా గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ కూడలిలో విష్ణువర్ధన్ రావు చిత్రం ఏర్పాటుచేసి కొవ్వొతులతో నివాళులర్పించారు. విష్ణువర్ధన్ రావుకు మద్దతుగా గ్రామస్తులు నినాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



నల్లమల్ల బారాసాలో

ఆశావాహుల అసంతృప్తి

- ఉద్యమకారులకు గుర్తింపు కరువు..?
- మనోవేదనకు గురవుతున్న ఉద్యమకారులు...?





నవ తెలంగాణ - అచ్చంపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో మలిదశ ఉద్యమంలో కీలకంగా ఉద్యమాలు చేసిన వారికి. (తెలంగాణ రాష్ట్ర సమితి) ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి, కెసిఆర్ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ నల్లమల్ల ప్రాంతంలోని ఉద్యమకారులకు గుర్తింపు దక్కలేదని కొందరు ఉద్యమకారులు మనోవేదనకు గురి అవుతున్నారు. మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నల్లమల్ల కు చెందిన కొందరు రాష్ట్రస్థాయి చైర్మన్ పదవులను ఆశించారు. పలుసార్లు స్వయంగా కేటీఆర్‌ను, ఇతర మంత్రులను కలిసి రాష్ట్రస్థాయి చైర్మన్ క్యాడర్ పదవి ఆశించినప్పటికీ తొమ్మిదేళ్ల కాలంలో అవకాశం రాలేదని దీంతో కొందరు అసంతృప్తితో ఉన్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా కరీంనగర్ కు చెందిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. , కల్లు గీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా నల్గొండ జిల్లా కు చెందిన జర్నలిస్టు పల్లె రవికుమార్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇలా పలు సంస్థ కార్పొరేషన్ చైర్మన్ లను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నల్లమల్ల ప్రాంతం ఉద్యమకారులకు పుట్టినిల్లు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో నల్లమల్ల ప్రాంతానికి ప్రత్యేక పేరు ఉంది. టిఆర్ఎస్ పార్టీ ఎలాంటి నిరసనకు పిలుపునిచ్చిన నల్లమల్ల ప్రాంతంలో అలుపెరుగకుండా అన్ని వర్గాల నుంచి ఉద్యమకారులు ఉద్యమాలు చేశారు. ఇప్పటికీ ఈ ప్రాంతానికి చెందిన ఉద్యమకారులకు ఒక్కరికి కూడా రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కలేదు. అదేవిధంగా నియోజకవర్గంలో మలిదశ ఉద్యమంలో, సకల జనుల సమ్మెలో అనేక కార్యక్రమాలలో ఉద్యమాల్లో పాల్గొన్న వారు ఉన్నారు. స్థానికంగా ఉన్న కొన్ని నామినేటెడ్ పదవులు ఆశించారు. తొమ్మిదేళ్లు గడుస్తున్నప్పటికీ ఎలాంటి నామినేటెడ్ పదవులు రాకపోవడంతో కొందరు ఉద్యమ పార్టీ నుంచి తప్పుకున్నారు. మరికొందరు పార్టీలో ఉన్నప్పటికీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.

అచ్చంపేట వ హా స్కె ట

చైర్మన్ గా బలుస అరుణను నియమించారు. ఈమె ఏ రోజు ఉద్యమాలలో పాల్గొనలేదు. టిఆర్ఎస్ పార్టీ జెండా పట్టుకోలేదు. ధూమ్ దాం కార్యక్రమం లో పాల్గొనలేదు. కానీ మార్కెట్ చైర్మన్ పదవి దక్కిందని పలువురు ఉద్యమకారులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్, ఉమామహేశ్వరం దేవస్థానం కమిటీ చైర్మన్ , మద్దిమడుగు దేవస్థానం కమిటీ చైర్మన్ పదవులను కొందరు ఉద్యమకారులు ఆశపడ్డారు. వారికి అవకాశం ఇవ్వలేదనేది జరుగుతుంది.2001 , 2002.లో తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రారంభం అయింది. 2005, 2006 లో టిఆర్ఎస్ పార్టీ అచ్చంపేట ఇన్చార్జిగా ఏ ఆర్ రమేష్ అనే వ్యక్తి వచ్చారు. తర్వాత అమ్రాబాద్ మండలానికి చెందిన నాసరయ్య అనే వ్యక్తి పార్టీ ఇన్చార్జిగా కొన్నాళ్లు పని చేశారు. ఆ తర్వాత 2008,2009 లో ఉద్యమం ఉధృతంగా పెరిగింది. అన్ని కుల సంఘాలు ప్రజాసంఘాలు సకలజనుల సమ్మె, శాఖల ఉద్యోగులు నిరసనలు చేశారు.ఈ సందర్భంలో గువ్వల బాలరాజు టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా వచ్చారు. అనేక కార్యక్రమాలు, ధూంధాములు, నిరసనలు ఉద్యమాలు చేశారు. ఇలాంటి సందర్భంలో బాలరాజుకు వెంట ఉన్న పలువురు ఉద్యమకారులు ప్రాధాన్యత, గుర్తింపు లేకపోవడంతో నేడు పార్టీకి , గువ్వల బాలరాజుకు దూరంగా ఉంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ నల్లమల్ల ఉద్యమాల గడ్డకు రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులు ఇవ్వడం లేదనేది పార్టీలో , పట్టణంలో చర్చ బలంగా జరుగుతుంది. రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులు ముఖ్యమంత్రి, కేటీ ఆర్ , హరీష్ రావు లు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. స్థానిక ఎమ్మెల్యే కూడా ప్రతిపాదన పంపవలసి ఉంటుంది. కనీసం స్థానికంగా ఉన్న నామినేటెడ్ పదవులు కూడా ఉద్యమకారులకు దక్కడం లేదని కొందరు ఆశావాహులు అంతర్గతంగా మధన పడుతున్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించండి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు



నవతెలంగాణ - తెలకపల్లి

జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి ఉన్నటువంటి అన్ని రకాల అప్పులను లక్ష రుణమాఫీ ఒకే విడతలో మాఫీ చేయాలన్నారు. వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు రైతులకు వానాకాలం సీజన్ పంట రుణాలు ఇవ్వడానికి ముందే లక్ష రుణమాఫీ చేసి కొత్త రుణాలు రైతాంగం పొందే విధంగా ప్రయత్నం చేయాలని లేకుంటే రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తు దగ్గర అధిక వడ్డీలకు అప్పు తెచ్చుకొని తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ధాన్యము కొనుగోలు కేంద్రాలలో కాంటాలు నత్తనడకన కొనసాగుతున్నాయని వర్షాల వలన తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు వారం రోజుల లోపల డబ్బులు చెల్లించాలని ఆయన కోరారు. జిల్లాలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు బకాయి ఉన్నటువంటి కోట్ల రూపాయలు తక్షణమే రైతులకు చెల్లించాలని ఆయన కోరారు. జిల్లాలో రైతాంగ సమస్యలు చర్చించి కేంద్రం తీసుకువచ్చే రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని చైతన్యం చేసేందుకు భవిష్యత్తులో ఉద్యమాల రూపకల్పన కోసం ఈనెల 15 ,16 తేదీలలో తెలకపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతు సంఘంలో పనిచేస్తున్న కార్యకర్తలకు శిక్షణా తరగతులు జయప్రదం కోసం మే 9వ తేదీన ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ఈ ఆహ్వాన కమిటీకి మండలంలోని జిల్లాలోని ప్రజా ప్రతినిధులు రైతులు రైతు నాయకులు ప్రజా ప్రతినిధులు అందరూ హాజరుకై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్ ,లక్ష్మణ్ ,సిఐటీయూ నాయకులు బాబు, జిఎంపిఎస్ జిల్లా నాయకులు బి చంద్రమౌళి, రమేష్ పాల్గొన్నారు.

ప్రతి బాటిల్ కు తగ్గిన ఎమ్మార్పీ లేబుల్ తప్పనిసరిగా వేయాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రతి బాటిల్ కు తగ్గిన ఎమ్మార్పీ లేబుల్ ను తప్పనిసరిగా వేయాలని ఎక్సైజ్ సూపర్డెంట్ ఫయాజుద్దీన్ హమాలీలకు ఆదేశించారు. మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదామును ఎక్సైజ్ సూపర్డెంట్ ఫయాజుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హమాలీలు ప్రతి బాటిల్ పై తగ్గిన రేటు స్టిక్కర్లు వేస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు తగ్గించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఐ ఎం ఎఫ్ ఎల్ బేవరేజెస్ కార్పొరేషన్ డిపోలలో ప్రస్తుతం ఉన్న సరుకు పైన తగించిన మద్యం రేట్లను లేబులింగ్ వేస్తున్నారు. అందులో భాగంగానే డిప్యూటీ కమిషనర్ దత్తరాజ్ గౌడ్ ఆదేశానుసారం డిపోను సందర్శించామన్నారు.

రిటైలర్స్ (వైన్ షాపుల) కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సరుకు అందించేందుకు లేబుల్ వేయిస్తు న్నామన్నారు. మద్యం డిపోలో దాదాపుగా లేబులు వేసే కాటన్లు 75 వేల దాకా ఉన్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఆయన వెంట అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ సుధాకర్ ఎస్సై అనుదీప్ మద్యం గోదాం అధికారులు శివకుమార్ విజయలక్ష్మి ఎక్సైజ్ కానిస్టేబుల్ రమేష్ భీమమ్మ ఉన్నారు.

ప్రాజెక్టుల అవినీతిపై ముఖ్యమంత్రి నోరు విప్పాలి..

- మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్ధన్ రెడ్డి..



నవతెలంగాణ- కందనూలు

రాష్ట్రంలోని ప్రాజెక్టుల లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పూర్తి ఆధారాలతో ముఖ్యమంత్రికి లేఖలు రాసిన నోరు విప్పడం లేదని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2015 సంవత్సరం జూన్ మాసంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను ఉమ్మడి జిల్లాలోని కర్వేనా ప్రాంతంలో శంకుస్థాపన చేసిన సందర్భంలో స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ 12 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు ఉమ్మడి నల్లగొండ మహబూబ్ నగర్ రంగారెడ్డి జిల్లాలో సాగునీరు తాగునీరు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడంతోపాటు 30 నెలలలో ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఇప్పటికి 90 మాసాలు గడిచిన ఎందుకు ప్రాజెక్టు పనులను పూర్తి చేయలేదని ఆయన నిలదీశారు. భూ నిర్వాసితులకు ఎక్కడా లేని విధంగా నష్టపరిహారం చెల్లించడంతోపాటు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని నిండు బహిరంగ సభలో వాగ్దానం చేశారని నేటికీ దానిని అమలు చేయలేదని విమర్శించారు. 2016లో అంచనాలను పెంచి టెండర్లను ఆహ్వానించారని తెలిపారు ఏదుల రిజర్వాయర్ లో 9 మోటార్లకు 803 .61 కోట్లకు టెండర్ వేయగా ప్రభుత్వం మాత్రం 2436.95 కోట్లు చెల్లించారని ఇంత అవినీతికి పాల్పడడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమంలో 369 మంది పోలీసుల తూటాలకు బలయ్యారని మలిదశ ఉద్యమంలో 1200 మందికి పైగా ప్రాణ త్యాగాలను చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే తొమ్మిది సంవత్సరాల పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. నేడు మంత్రులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రజలకు తాగునీటిని అందించేందుకు నిర్మిస్తున్నట్లు ప్రకటించారని దీనిపై ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయని విమర్శించారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిపిఆర్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కృష్ణానది పరివాహక ప్రాంతం పూర్తిస్థాయిలో నికరజలాలను వినియోగించిన తర్వాతే ఇతర ప్రాంతాలకు హక్కు ఉంటుందని కానీ ప్రభుత్వ అసమర్ధత వల్ల ముఖ్య మంత్రి చేతకానితనంతో ఆంధ్ర ప్రాంతం వారు నిర్మిస్తున్న ప్రాజెక్టు లను అడ్డుకోకపోవడం వల్ల నీటి హక్కును కోల్పోతున్నట్లు తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రి మరియు మంత్రులు 574 టీఎంసీల నీటిని ఈ ప్రాంతం వెనియోగించుకోవలసి ఉండగా 299 టీఎంసీలకు మాత్రం అంగీకరించి సంతకాలు చేయడం జరిగిందని మండిపడ్డారు. మంత్రులు కేటీఆర్ నిరంజన్ రెడ్డి అవగాహన రాయిత్యంతోనే ప్రాజెక్టులపై వ్యాఖ్యలు చేస్తున్నారని ఆంధ్ర ప్రాంతంలో నిర్మిస్తున్న సంగమేశ్వర ప్రాజెక్టును అడ్డుకునేందుకు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలని సూచించినప్పటికీ నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ ప్రాంతంలో కరువు కాటకాలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. నీళ్ల నిధులు నియామకాల కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకుంటే ప్రజలకు వాటిని అందించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాలువల పనులు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించడం జరిగిందని ,చెరువులను నింపుతే సరిపోతుందా డిస్ట్రిబ్యూటర్ కెనాల్ పనులను ఎందుకు నిర్మించడం లేదని నిలదీశారు. లక్షల కోట్లు అప్పులు చేసిన ప్రభుత్వం ప్రస్తుతం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఉందని వేలకోట్ల వడ్డీలను చెల్లించవలసిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి ఇంటి దొంగలు కేసు వేశారని అందువల్లే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ముందుకు సాగడం లేదని పేర్కొనడం దారుణమన్నారు. అవినీతి అక్రమాలపై ముఖ్యమంత్రి కి ప్రధానమంత్రికి లేఖలు రాస్తామని అవినీతిపరులను జైలుకు వెళ్లే వరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి సీనియర్ నాయకులు నారాయణ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజీపేట పాండు తాడూరు మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మయ్య, నాయకులు మిద్దె మల్లేష్ బాలా గౌడ్ ,అహ్మద్ పాషా సత్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నిరుద్యోగ యువ సంఘర్షణ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ- బిజినేపల్లి



రేపు విద్యార్థి నిరుద్యోగ సంఘర్షణ సభహైదరాబాద్ నగరం సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే నిరుద్యోగ విద్యార్థి సంఘర్షణ సభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి బంగారి పర్వతాలు అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి బంగారి పర్వతాలు మాట్లాడుతూ ఈ యొక్క సభలో విద్యార్థి నిరుద్యోగ పట్ల కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి నిరుద్యోగుల వ్యతిరేక విధానాలపై ప్రసంగాలు ఉంటాయన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు లక్షల కోట్లను అప్పులు చేసిందని, అదేవిధంగా రాష్ట్రంలొ ఉన్నటువంటి నిరుద్యోగులు ఈ సభకు వచ్చి ప్రియాంక గాంధీకి విద్యార్థి నిరుద్యోగులలో అండగా నిలబడాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల ఖాళీ ఉద్యోగులు వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి విద్యార్థుల పక్షాన నిలబడడానికి ప్రియాంక గాంధీ వస్తున్నారు, కావున విద్యార్థి నిరుద్యోగులు యొక్క నిరుద్యోగ సంఘర్షణ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు

పిడుగుపాటుకు ఎద్దు మృతి

నవతెలంగాణ- తెలకపల్లి



పిడుగుపాటుకు గురై ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకున్నది. బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు అగ్గి రాములు తన వ్యవసాయ పొలంలో తన ఎద్దును కట్టేసి ఉంచగా శనివారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి కాడెద్దు అక్కడికక్కడే మృత్యువాత పడినట్లు వారు తెలిపారు. మిగతా జీవులుగా ఉన్న ఎద్దును చూసి రైతు కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఎద్దు విలువ 80 వేల రూపాయలు ఉంటుందని బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు.

తెలంగాణ భరోసా సభా కు తరలిన బీఎస్పి నాయకులు

నవతెలంగాణ - కందనూలు

ఆదివారం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ మండలంలోని చందు బట్ల గ్రామం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి ముఖ్యఅతిథిగా హైదరాబాదులోని సరూర్‌నగర్ స్టేడియం తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయడం కోసం తరలి వెళ్లిన బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందనిప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ వస్తే కేజీ నుంచి పేజీ వరకు ఉచిత విద్యను అందిస్తామన్నారు. నేడు ప్రైవేటు పాఠశాలల మరియు కళాశాల యాజమాన్యాలు విచ్చలవిడిగా కనీసం పేద ప్రజలను కూడా చూడకుండా ముక్కు పిండి వసూలు చేస్తున్న కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం చాలా దారుణమన్నారు. అదేవిధంగా దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన నేడు దళితుల భూములు గుంజుకుంటున్న కనీసం పెదవిపకపోవడం చాలా విడ్డూరమన్నారు. అదేవిధంగా ఎంతోమంది పేద విద్యార్థులు ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ రాకపోవడం మరియు స్కాలర్షిప్ల కోసం ప్రశ్నించే విద్యార్థి సంఘాల నేతలపై కేసులు పెట్టడం చాలా బాధాకరమైన విషయమన్నారు.ఈ కేసీఆర్ పాలన పోవాలంటే ఈ దౌర్భాగ్యమైన పరిస్థితి పోవాలంటే రాబోయే రాజ్యంలో బహుజన రాజ్యం కోసం ప్రతి ఓటర్ ఆలోచించే విధంగా నేడు హైదరాబాదులోని సరూర్‌నగర్ స్టేడియంలో తెలంగాణ భరోసా సభ ను విజయవంతం చేసేటందుకు ఈ సభకు వేలాదిగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పర్వతాలు, గ్రామ కమిటీ కార్యదర్శి, వెంకటేష్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బాలరాజ్ బాలయ్య, సహాయ కార్యదర్శి బాల్ నాగయ్య, యారబాల పీరు కోశాధికారి సురేష్, సలహాదారుడు కే వేణు కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : ఐసీఐసీఐ ఫౌండేషన్ సీఎస్ఆర్ ప్రాజెక్టు కింద కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆఫ్ ఐసీఐసీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 30 సంవత్స రాల్లోపున్న గ్రామీణ, పట్టణ యువతీ, యువకులు పదో తరగతి పూర్తి చేసుకున్న వారికి హైదరాబాద్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫర్ ఐసీ ఐసీఐ (సీ ఎస్ ఆర్) ఆధ్వర్యంలో రెండు రకాల నైపుణ్యత శిక్షణ శిక్షకులచే ఒకటి ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ రెండవది సెల్లింగ్ స్కిల్ పై శిక్షణ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 72 రోజుల పాటు ఉంటా యన్నారు. 72 రోజుల కోర్సులో 50 రోజుల లోనే విద్యార్థి నైపుణ్యం బట్టి తప్పనిసరిగా కార్పొరేట్ స్థాయి కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. నారాయణపేట జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజుకు 10 క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో ఇంగ్లీష్ స్పీకింగ్, రూమింగ్ స్టాప్ స్కిల్స్, బసికాఫ్ కంప్యూటర్, అకౌంట్స్ ట్యాలీ, సెల్లింగ్ స్కిల్స్ అనేక రకాల ఒకేషనల్ స్కిల్స్‌లలో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. శిక్షణ అనం తరం సర్టిఫికెట్స్ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన యువతకు టెలీ కాలింగ్ ఆటోమొబైల్ బ్యాంక్ అనేక రకాల కార్పొరేట్ సంస్థలలో తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులకు డ్రెస్ కోడ్, షూ ఇస్తున్నట్లు తెలిపారు. హైద రాబాద్ లోని తెలంగాణ అసెంబ్లీకి సమీపాన ఐసీఐసీఐ ఫౌండేషన్‌లో నే రుగా సంప్రదించాలన్నారు. ఈ నెల 10వ తేదీలోపు విద్యార్హత సర్టిఫికేట్, ఆధార్ కార్డు , రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫో టోలు నేరుగా అందజేయాలని తెలిపారు. వివరాలకు జిల్లా కలెక్టరేట్ లో లేదా జ్యోతి 9652560075, ఉషారాణి 9441425812 లను సంప్రదించాలని అన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు



ధన్వాడ : తెలంగాణా అమర వీరుల త్యాగల సాక్షిగా , భారత రాజ్యాంగ అమలుకే తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనర్టీ ప్రజల జీవితాలలో వెలుగు నింపడానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కు మార్ అధ్యక్షతన జరగబోయే భారీ బహిరంగ సభకు తెలంగాణ గడ్డ మీద అడుగు పెట్టిన బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు , ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహంజి మాయావతి హాజరైన తెలంగాణా భరోసా బహిరంగ సభను విజయవంతం చేయడానికి ధన్వాడ నుంచి నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమానికి నారాయణ పేట జిల్లా ఇన్‌చార్జి ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్, అసెంబ్లీ నాయకులు అరవింద్, మండల అధ్యక్షుడు కావలి రవి యాదవ్, మండల కోఆర్డినేటర్ గుర్రం రాజు, మైనార్టీ కన్వీనర్ సయ్యద్ మహమూద్, మండల కోశాధికారి జడల బాలరాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి తిరుమలేష్ ప్రకాష్‌లు తరలివెళ్లారు.

వివాహ వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్



ధరూర్ : కేటిదొడ్డి మండలంలోని చింతలకుంట,సుల్తాన్ పురం, మల్లాపురం, పాగుంట గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో జెడ్పీ చైర్ పర్సన్ సరిత హాజరై నూతన వధువరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అలాగే ధరూరు, అల్లపాడు, సుల్తాన్‌పురం గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. డీ.ఆర్ శ్రీధర్ కుమార్తె డీ ఆర్. శ్రీయ సూర్యతేజని ధరూర్ మండల కేంద్రం లోని ఇంటివద్ద నూతన వధూవరులను డీకే. సమరసింహారెడ్డి ఆశీర్వది ంచారు.ఆయా కార్యక్రమాల్లో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న , నాయ కులు శ్రీనివాస్ యాదవ్ , ప్రేమ్ రాజ్, రంగస్వామి, వెంకట్రాములు, లక్ష్మన్న ఆశన్న, భూపతి, సుదర్శన్, దొడ్డన్న, అంజి, సర్పంచ్ రాజు, ఇమ్మానుయేల్, ధరూర్ రవి, జనార్దన్, జంబయ్య, కృష్ణ , డీఆర్. విజయ్ కుమార్ , కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

బండ్ల చంద్రశేఖర్‌రెడ్డికి పరామర్శ



ధరూర్ : ఇటీవల అనారోగ్య సమస్యల నుంచి కోలుకున్న సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డిని పాతమిత్రులు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి గద్వాలలోని బండ్ల రాజశేఖర్ రెడ్డి నివాసంలో ఆదివారం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వారు అడిగి తెలు సుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఊట్కూర్ : గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన ఊట్కూర్ పెద్దచెరువులో ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఊట్కూర్ పెద్ద చెరువులో 50 నుంచి 55 ఏళ్లలోపున్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మృతుడి షర్టుకు బాంబే టైలర్, ఊట్కూర్ దగ్గర కుట్టించినట్లు తెలిపారు. కుడి కాలుకు నల్లని దారం , కుడిచేతు, మెడకు ఎర్ర దారం కట్టుకున్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని నారాయణపేట ప్రభుత్వాసుపత్రి పోస్టుమార్టం నిమిత్తం తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని గుర్తుపడితే ఊట్కూర్ పోలీసులను సంప్రదించాలని కోరారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఉండవెల్లి మాజీ జెడ్పీటీసీ, సివిల్ కాంట్రాక్టర్, వరుణ్ గౌడ్ కుమార్తె వివాహం కర్నూలు జిల్లా లోని స్టాంటన్ పురం (బైరెడ్డి ఫంక్షన్ హాల్) జరిగిన వివాహ వేడుకలు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిహాజరై నూతన వధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, చిన్న పోతులపాడు మాజీ సర్పంచ్ రాజు శేఖర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల హక్కులను కాపాడుకుందాం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్
- ఘనంగా మేడే ముగింపు వారోత్సవాలు



నారాయణపేట టౌన్ : కేంద్రప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ వస్తుందని, కార్మికుల హక్కులను కాపాడుకుందామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మేడే వారో త్సవాల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్య వక్తగా హాజరై మా ట్లాడుతూ 137 సంవత్సరాల క్రితం యాజమానులు, కార్మికుల నుంచి తమ ఇష్టానుసా రంగా పనులు చేయిం చుకునే వారని కార్మికులు పోరాడి సాధించుకొని 8 గంటల పని దినం కోసం పోరాటం చేసి సాధించుకుంటే ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభు త్వం 12 గంటల పని దినాన్ని తెస్తూ చట్టం చేసిందని ఘాటుగా విమర్శించారు. ప్రతి కార్మికుడికి 7 గంటల పని దినం అవసరమని వారంలో 5 రోజులు మాత్రమే పని చేసే విధంగా చట్టాలుండాలని అన్నారు. చైనాలో ఈ విధంగా అమలు అవుతుందన్నారు. పెట్టుబడి దారి సమాజం సంక్షోభాల సమాజం అని 2008లో వచ్చిన సంక్షోభం నేటికి కొనసాగుతుందని భారత దేశంలో పేదరికంలో 2014లో 20 కోట్ల మంది ఉంటే నేడు 40 కోట్ల మంది భారతీయులు ఉన్నారని మోడీ అధికారంలోకి వచ్చాక 26 కోట్ల మంది భారతీయులు పేదరికంలోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో ప్రపంచ ఆకలి సూచిలో 55 వ స్థానంలో ఉన్న భారతదేశం నేడు 107వ స్థానా నికి ఎగబాకే విధంగా మోడీ ప్రభుత్వ పాలన ఉందని విమర్శించారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపె డుతున్నారని, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ మనుధర్మ శాస్త్రం తేవ డానికి కుట్రలు పన్ను తుందని, దీనికి వ్యతిరేకంగా కార్మికులు భారత రాజ్యాంగ రక్షణ కోసం పని చేయా లని పిలుపునిచ్చారు. అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని , హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కాంటాక్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించి వేతనాలు పెంచి వారిసమస్యలు పరిష్కరించాలని అ న్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హా మీలు వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని, వారు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు జీ. వెంకట రామారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తుందని సంఘం పెట్టుకొని హక్కు సమ్మె చేసే హకులను బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. కింది తరగతి కార్మికులకు నెలకు రూ.4628 రూపాయలు ఉంటే సరిపోతుందని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ప్రకటించడం సిగ్గుచేటు అని అన్నారు. కార్పొరేట్ టాక్స్ 12 లక్షల కోట్లు రద్దు చేశారని, జీఎస్టీ పేరుతో పేదలపై అన్ని రకాల సర్కులపై ధరలు పెంచారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తప్పుడు ఆలోచనలతో పరిపాలన సాగిస్తుందని అన్నారు. ఒకటి సరళీకరణ విధానం వేగంగా పెంచి ధనవంతులు మరింత ధనవంతులు చేసే విధాలను అమ లు చేస్తుందని, పేదలపై భారాలు పెద్దలకు వరాలిస్తుందని విమ ర్శించారు. ఐక్యంగా ఉన్న కార్మికులను ప్రజలను దేశ ంలో విచ్చిన్నం చేసేందుకు చీలగొట్టేందుకు విభజన రాజ కీయాలు చేస్తుందని అన్నారు. బీజేపీ మతోన్మాదంకు వ్యతి రేకంగా సెక్యులర్ రాజ్యాంగం రక్షించుకునేందుకు భారత రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మే డే వారోత్సవాల సభ ముగింపు కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా కార్యదర్శి అంజిలయ గౌడ్, సీఐటీయూ జిల్లా నాయకులు జోషి, పశుమిత్ర సంఘం జిల్లా అధ్యక్షులు సాంబ్రిన మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అమాయక బాలికపై దొంగతనం మోపుతూ..

- మండుటెండలో గొలుసులతో చేతులు కట్టి నరకయాతన పెట్టిన శీలత

మల్దకల్ : మండలంలోని విఠలాపురం గ్రామంలో బత్తాయి పండ్లను తిందామని తోటలోకి వెళ్లిన అమాయక బాలికపై తోట యజమాని చేసిన నిర్వాకం అంతింతాకాదు. బత్తాయి తోటలో చెట్టుదగ్గర ఉన్న బాలిక ప్రవళిక ను చూసిన తోట యజమాని భార్య శ్రీలత దొంగతనంగా భావించి గంటల తరబడి మండుటెండలో గొలుసులతో బిగ్గరగా చెట్టుకు కట్టేసి నరకయాతన పెట్టిన ఘటన విఠలాపురం గ్రామం, మల్దకల్ మండలం జోగు లంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకుంది. ఈ విష యం తెలుసుకున్న ప్రవళిక తల్లిదండ్రులు తోట య జమాని కాల్లవేళ్లా పడ్డా కానీ విడిచిపెట్టని తోట యజమాని భార్య శ్రీలత నిర్వాకం చూస్తే ప్రవళిక తల్లిదండ్రుల బాధ వర్ణణాతీతం అని బాలిక తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. పైగా ఎవనికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. ఎవరేమి మమ్మల్ని ఏమిచేయలేరు.. ఏ పోలీస్ స్టేషన్ లో అయినా కేసు పెట్టుకోండి.. మమ్మల్ని ఎవ్వరూ ఏమిచేయలేరనే ధీమా వ్యక్తం చేసినట్లు తెలిపారు. అవసరమైతే మీ గొర్రెలు ఈ ఊర్లో ఎలా మేపుకుంటారో ఇగ మీ అంతుచూస్తామని బెదిరింపులు.ఓ ప్రక్క ప్రవళిక తల్లిదండ్రులు పోలీస్ కేసు పెడదామన్నాకాని తోట యజమానులు మమ్మల్ని ఊర్లో వుండనిస్తారో లేదో అంటూ బిక్కు బిక్కు మంటూ ఎవరికి చెప్పుకోవాల్నో అర్థంకాని దీనస్థితిలో ఉన్నట్లు ప్రవళిక తల్లిద ండ్రులు తెలిపారు. పైగా ఈ సంఘటన సోషల్ మీడియాలో కొంత హల్ చల్ కావడంతో బాలిక తల్లిదండ్రులతో బేరసారాలు కుదిర్చే ప్రయత్నం చేస్తు న్నట్లు సమాచారం. తోట యజ మాని మహేందర్ రెడ్డి భార్యపై చట్ట ప్రకారంగా కేసుపెట్టి శిక్షించాలని ఉన్నకాని వెనుకముందు బ్యాగ్రౌండ్ లేకపోవడంతో అచేతనంగా ఉన్నట్లు సమా చారం . ఏదిఏమైన కానీ ఘటనకు సంబ ంధించి వీడియో ఫొటోలు సాక్ష్యా లుగా ఆధారంగా సుమోటోగా కేసు స్వీకరించి తోట యజమా నురాలుపై కేసునమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు కానీ బాలల సంరక్షణ కమిటీ. సభ్యులు అయిన వీరిపై చట్టప్రకారంగా యాక్షన్ తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. సంఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాలిక తల్లిదండ్రులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.



నేటి నిరుద్యోగ గర్జన సభకు తరలిరండి

- కాంగ్రెస్ పార్టీ డైనమిక్ లీడర్ తుమ్మలపల్లి రవినాయుడు

గట్టు : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న విద్యార్థి నిరుద్యోగ గర్జన సభకు నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ డైనమిక్ లీడర్ తుమ్మలపల్లి రవి నాయుడు కోరారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ హాజరుకానున్నట్లు తెలిపారు. తొమ్మిది సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి నిరుద్యోగులకి ఎన్నో రకాలుగా ఇబ్బందులు పాలు చేస్తూ నోటిఫికేషన్లు ఇవ్వకుండా.. ఇచ్చిన నోటిఫి కేషన్ ఎగ్జామ్స్ జరుగుతుంటే ఆ పేపర్లో లీక్ చేయడం దీని ద్వారా విద్యార్థులు చాలా రకాలుగా ఇబ్బందులు గురవు తున్నారని అన్నారు. నిరుద్యో గులకు నిరుద్యోగ భృతి ఇస్తానని వాగ్దానం చేసి ఎలక్షన్లో గెలిచిన తర్వాత ఆ విషయాన్ని మొత్తానికే పక్కకు పెట్టడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం వెబ్సైట్ రిజిస్ట్రేషన్ లో మూడు సంవత్సరాలు క్రితం అధికారకంగా 30 లక్షల నిరుద్యోగులు నమోదు చేసుకొని ఉన్నారని, ప్రస్తుతం నిరుద్యోగుల సంఖ్య 40 లక్షలు దాటే అవకాశం ఉంది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మోషపూరిత నోటిఫికేషన్లు వేసి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ టీఎస్ పీఎస్సీ పరీక్ష పత్రాలను లీక్ చేసి విద్యార్థి భవిష్యత్‌లను అంధకారంలోకి నెట్టేసిందన్నారు. తెలంగాణ బీఆర్.ఎస్ ప్రభుత్వం లీకేజ్ పేపర్ల సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిరుద్యో గులు భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో మొట్టమొదట ఖమ్మంలో నిరుద్యోగులతో భారీ ఎత్తున నిర్వహించి నిరుద్యోగులకు భరోసా కల్పించారు.ఆ తర్వాత అదిలాబాద్ నల్గొండ, మహబూబ్నగర్ జిల్లాలో విద్యార్థి నిరుద్యోగులకు జంగ్ సైరన్ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు , ప్రజలు పెద్దమొత్తంలో ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో మనోహర్, విరేశ్, మహేష్, నారాయణ, మహిబోడ్ బాషా,సలాం సాబ్, విశ్వనాథ్ ,రాజు, రంజు, రాఘవేంద్ర, భీమేష్, రాజు, శివరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల పనులను పరిశీలించిన చైర్‌పర్సన్

అలంపూర్ : పట్టణంలో జూనియర్ కళశాల వెనకవైపు 7 వ వార్డులో నిర్మిస్తున్న సీసీ రోడ్లను మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ వెంకటేష్ ఆదివారం పరిశీ లించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు చైర్ పర్సన్ తో మాట్లాడుతూ గతంలో రోడ్డు వేసిన వారు యుజీడి చాంబర్స్ సక్రమంగా అమర్చలేదని, ఇపుడైన వాటిని సరిచేయాలని కోరారు. సీసీ రోడ్లను నాణ్య వంతంగా వేయాలని కాంట్రాక్టర్‌కి మున్సిపల్ చైర్‌పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మక్తర్, అక్బర్, సురేష్, అచ్చన్న , వెంక టేశ్వర్లులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



అభిలాష్‌రావుకు.. జన్మదిన శుభాకాంక్షలు



వీపనగండ్ల : టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి రంగి నేని అభిలాష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ గోదల బీరయ్య యాదవ్ పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని అభిలాష్ రావు సూచించినట్లు మాజీ సర్పంచ్ గోదల బీరయ్య యాదవ్ పేర్కొన్నారు.

వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అమరచింత మండలం మిట్ట నందిమల్ల గ్రామంలో వెంకట్ రెడ్డి కుమారుడు కుమార్ రెడ్డి వివాహం, ఆత్మకూరు మండలం ములమళ్ల గ్రామంలో పల్లె హనుమంత్ రెడ్డి కుమారుడు మల్లికార్జున వివాహం , ఆత్మకూరు సాయి తిరుమల ఫంక్షన్ హాల్‌లో మస్తీపురం గ్రామానికి చెందిన మనివర్ధన్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలు కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ,రాజుల ఆసిరెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, మైనార్టీ నాయకులులు జబ్బర్ , ఖాజ , మొబైల్ ఖాజా ,తుంపల్లి మహేశ్వర్ రెడ్డి , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎల్లనేని సుధాకర్‌రావు



వీపనగండ్ల : మండల కేంద్రంలో రాకేష్, అశ్వినిల, కర్ణాకర్, మాధవిల ఆహ్వానం మేరకు .. నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొల్లాపూర్ నియోజక వర్గ నేత ఎల్లనేని, సుధాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంబడి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్, నాయకులు శివ యాదవ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.